“తెలియని ఇలా తొందరపడకూడదు రోజులలోగానన్ను” మని డాక్టర్ చెప్పింది. నా దగ్గర మీరుంటేనే నాకు హాయిగా ఉంటుంది. ఈ ఉత్తరం అందిన వెంటనే మీరు బయలుదేరి రండి. మీరూ ఇలా ఇంటయ్యా అయిపోయి ఉంటారనుకుంటాను. మీ మేనేజర్తో కాకపోయినా ‘మేడ్’ మిత్రుల్నైనా మీకు ఉద్యోగం వస్తుందని నమ్ముతున్నాను.

అమ్మా నాన్నలు మిమ్మల్ని వెంటనే బయల్దేరి రమ్మన్నారు. మీరు పక్కనుంటేనే నాకు ధైర్యంగానే ఉంటుంది. నాకు నూతన జన్మలాంటి ఈ ప్రసవం అయిపోయి నేను కళ్ళు తెరవగానే ముందుగా మిమ్మల్ని చూడాలి. వెంటనే బయల్దేరి వస్తారు కదూ! ఎదురుచూస్తూ ఉంటాను.

మీ

శ్యామల

ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకుని గబ గబా బట్టలు బ్యాగులో సర్దుకున్నాడు భాస్కర్.

జీవితంలో అతనికి ఎలాంటి రాజకీయాలూ, అవమానాలూ, పలుకుబడ్లూ తెలియదు. దొరికిన ఒకే ఒక స్నేహితురాలు అతని భార్య. ఆమె ఇచ్చే ధైర్యం, ప్రోత్సాహం అతనికి భవిష్యత్తు మీద ఆశలు పుట్టిస్తుంది.

భోజనం కూడా చెయ్యకుండా తెలిసిన మిత్రుడొకడికి ఇంటయ్యా రేపు తెలియగానే టెలిగ్రాం ఇవ్వమని చెప్పి బస్సెక్కాడు. సాయంత్రానికి ఊరు చేరి అక్కడ ఎదురు చూస్తున్న భార్య కళ్ళలో వెలిగిన ఆనందపు కాంతుల్ని చూసి సంతృప్తి పడ్డాడు.

అత్తమామలు, బావమరుదులు తనపట్ల చూపించే ‘మర్యాద’ ఇలా పూర్తిగా తగ్గినందుకు పెద్దగా బాధపడలేదు. ఇప్పుడు తనకు ఉద్యోగం రాకపోతే ఆ కాస్త మర్యాద కూడా ఉండదేమో అనుకున్నాడు.

రెండ్రోజుల తర్వాత అర్ధరాత్రి పూట శ్యామలకు నొప్పులు ప్రారంభమయ్యాయి. అంతా కంగారుగా తీసి వెంటనే హాస్పిటల్‌లో చేర్పించారు. డాక్టర్ మందులు రాసి ఇచ్చింది. మామయ్య డబ్బు ఇస్తున్నాడు.

ఆయన జేబులోంచి ఇస్తుంటే, డబ్బులు ఇవ్వలేని బాధతో భాస్కర్ మనసు సిగ్గుతో చితికిపోయింది. తన డబ్బుతో తన భార్యకు మందులు కూడా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నందుకు. అయినా తప్పదు. తన భార్యకు ఏమీ కాకూడదు. అర్ధరాత్రి బయట మందుల కోసం తిరుగుతున్నాడు భాస్కర్. అత్తయ్య ఏడుస్తుంటే ఓదార్చడానికి మామయ్య ఉన్నాడు. ధైర్యం చెప్పడానికి డాక్టర్లు, నర్సులు ఉన్నారు. మామయ్య డాక్టర్‌గారితో నెలలు జాగ్రత్తగా చెయ్యి అనే స్థితిలో ఉన్నాడు. కానీ తన బాధ ఎవరికి చెప్పుకోవాలి? ‘నాతో చెప్పు’ అనేవాళ్ళు తన భార్యకేనా అయితే? అంతమంది స్నేహితురాలు దూరమైపోతుంది.

బిడ్డని కనడానికి ఆడవాళ్ళకి ఇంత ప్రాణం పోయేటంత ఎందుకు? కొన్నమ్మవ్వి ఇంతకుముందే తెలిసి కూడా ఆడవాళ్ళెందుకు ఇంత సాహసం చేస్తారు? ఇలాంటి పరిస్థితే మగవాళ్ళకుంటే? ఎట్టి పరిస్థితుల్లోను బిడ్డల్ని కనరు. తన భార్యని రక్షించేవాళ్ళు??

జీవితంలో దేవుడు అనేవాళ్ళ నమ్మని భాస్కర్ ఆ క్షణంలో తన భార్యను రక్షించమని ప్రార్థించాడు.

ఎదురుగా తెల్లని బట్టల్లో ప్రత్యక్ష దేవతలా వస్తున్న డాక్టర్ దగ్గరికెళ్ళి దీనంగా అన్నాడు ‘ప్లీజ్ సేవ్ మై వైఫ్’ ఆమె అతని వైపు చూడను కూడా చూడలేదు.

రాత్రంతా డాక్టర్, నర్సులు నానా కష్టాలు పడి అడ్డం తిరిగిన బిడ్డని సరిచెయ్యగలిగారు. ఉదయం ఎనిమిది గంటలకల్లా గండం గడిచి పండంటి బయటపడింది. శుక్రవారం... ఆడపిల్ల.

డాక్టర్ చెప్పిన వార్తని మోసుకుంటూ వచ్చాడు భాస్కర్. అత్తయ్య ముందుగా తన భర్తకు చెప్పింది “ఆడపిల్ల... ఇద్దరూ క్షేమం” అని పక్కనే భాస్కర్ ఉన్నాడు కాబట్టి మళ్ళీ అతనికి చెప్పలేదు.

“పోన్లేవే! బిడ్డ... రాత్రంతా బాధతో పోరాడింది... అందుకే అంటారు. ఆడదానికి ప్రసవం నూతన జన్మ” అని నిట్టూరుస్తూ అన్నాడాయన.

భాస్కర్ అబ్బాయి కావాలనుకున్నాడు అమ్మాయి కాబట్టి... సరిపెట్టుకుంటాడు.

“శుక్రవారంనాడు లక్ష్మీదేవి పుట్టిందయ్యా! ఇక నీ రోజులే మారిపోతాయి చూడు” అత్తయ్య మాటల్లో మనసులో పుట్టుకొస్తున్న బాధ స్పష్టంగా కనిపించింది భాస్కర్‌కి.

“వెళ్ళి చూడొచ్చా?” భాస్కర్ మనసంతా అప్పుడు భార్యమీదే ఉంది.

“ఊ... వెళ్ళండి...”

“బావా! బావా!!... నీకో టెలిగ్రాం వచ్చింది...” గదుస్తున్న వెనక్కి తిరిగాడు భాస్కర్. శ్యామల చిన్న తమ్ముడు పరిగెత్తుకుంటూ వచ్చి చెప్పడంతో

“ఏమి టెలిగ్రాం?” ఆదుర్దాగా అడిగాడు.

“అన్నయ్య తెస్తున్నాడు” రొప్పుతూ చెప్పాడతడు.

గబగబా బయటకి పరిగెత్తాడు భాస్కర్. ఎదురొచ్చాడు పెద్దబావమరిది. అతని చేతిలో ఉన్న టెలిగ్రాంని లాక్కుని చూశాడు. అతని గుండెలు భవిష్యత్తు మీద ఆనందంతో కూడిన భయంతో గడగడ లాడుతున్నాయి.

“యు ఆర్ సెలక్టెడ్ – కంగ్రాచ్యులేషన్స్” సంతోషంతో గుండెలు ఉప్పొంగాయి భాస్కర్‌కి. ఎదురుగా వచ్చిన అత్తమామలకి వార్త చెప్పాడు.

“నే చెప్పలా? శుక్రవారం పూట లక్ష్మీదేవి పుట్టింది. నీకు ఉద్యోగమొచ్చింది. ఇంకేముంది? ఇంకో నాలుగురోజుల్లో నీ జాతకమే మారిపోతుంది. నాకు తెలుసు. నా మనవరాలు మహాజాతకురాలు.”

అత్తయ్య మాటలు భాస్కర్‌కి వినిపించలేదు. మెల్లిగా శ్యామల దగ్గరికి కదిలాడు. శ్యామల కళ్ళు తెరవగానే చెప్పాలి – నీతో బాటు నేను కూడా నూతన జన్మ పొందానని అనుకుంటూ!


వి. వెంకటేశ్వర్లు,
ఇం. నం. 44-499-165 (88-881),
అంబర్‌నగర్, బిస్టాక్,
హైదరాబాద్ – 88544.




వి. రవి ప్రసాద్, బొమ్మపూర్ (పోస్ట్), మహబూబాబాద్, కరీంనగర్ జిల్లా – 505 122